# సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

- ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం, అక్టోబరు 19,ప్రజాజ్యోతి :** ప్రభుత్వం గిరిజనులకు అందించే సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ అన్నారు. బటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించినగిరిజన దర్బార్ లో పీవో రాహుల్ పాల్గొని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా బటీడీఏ గిరిజన దర్బారుకు వచ్చిన

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 14 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5


- వేధింపుల వెనుక మర్మం?
- మృతి చుట్టూ అనుమానాల ముసుగు...
- సెల్ఫీ వీడియో ప్రచారంతో కొత్త అనుమానాలు..?
- డబ్బులు చేతులు మారినట్టు సమాచారం..?
- మృతుడి అన్నయ్య ఫిర్యాదుతో కేసు నమోదు..



# అప్పుల వేదనతో... నాగరాజు ఆత్మహత్య..

అప్పుల భారాన్ని తట్టుకోలేక ఒక వ్యక్తి ప్రాణాలు తీసుకున్న ఘటన కొత్తగూడెం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాత కొత్త గూడెంకు చెందిన మెరుగు నాగ రాజు (45) గత నెల 27న తీవ్ర మన స్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వైద్యులు వరంగల్ ఎంజీఎంకు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు సోమవారం మృతి చెందాడు. దీనిపై మృతుడి సోద రుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ ఘటనలో మరిన్ని సంచలన అంశాలు వెలుగుచూస్తున్నాయి. దీనికి సంబంధించి ఒక సెల్ఫీ వీడియో ఉన్నట్టు బయట జోరుగా ప్రచారం నడుస్తోంది. నాగరాజు ఆత్మహత్యకు ముందు ఆ వీడి యోలో తన మరణానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక తరగతి గదుల కోసం కేటాయించిన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖని లో గల భవన సముదాయాన్ని సోమవారం కలెక్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారు సూచించిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించి తమకు అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరం ప్రారంభం కల్లా కేంద్రీయ విద్యాలయం తరగతిలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని

మిగతా 2 లో...

# ఎనిమిది మంది మావోయిస్టులు అరెస్ట్

- అరెస్ట్ ఐన మావోయిస్టుల పై 3లక్షల రివార్డ్
- ఆయుధాలు , పేలుడు పదార్థాలు ,కరపత్రాలు స్వాధీనం



**చర్ల, అక్టోబర్ 13:(ప్రజాజ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా లో ఆదివారం డి ఆర్ జి , బాసగూడ పోలీస్ స్టేషన్ సి ఆర్ పీ ఎఫ్ 168 బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో, 3 లక్షల రూపాయల రివార్డుతో ఉన్న ముగ్గురు మావోయిస్టులతో సహా 08 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన మావోయిస్టుల వద్ద నుండి మావోయిస్టు సంస్థకు చెందిన పేలుడు పదార్థాలు ప్రచార సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డి ఆర్ జి , బాసగూడ పోలీస్ స్టేషన్ సి ఆర్ పీ ఎఫ్ 168 బెటాలియన్ సంయుక్త బృందం పుట్కెల్ నుండి పోలంపల్లికి వెళ్లే మార్గంలో పోలంపల్లి సమీపంలో 08 మంది క్రియాశీల మావోయిస్టులను పేలుడు పదార్థాలు నిషేధిత సంస్థకు చెందిన ప్రచార సామగ్రితో పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన మావోయిస్టుల వివరాలు కోసా సోడి ,నేంద్ర ఆర్ పీ సి సి యెన్ ఏం ప్రెసిడెంట్ 2 లక్షలు రివార్డ్ , జై సింగ్ మాద్వి

మిగతా 2 లో...

# మిరప రైతన్నల కష్టాలు..!

- వర్షపు నీరుతో మునిగిన మిర్చి పంటలు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు



**పినపాక,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** పినపాక మండలంలోని రైతులను వరుణుడు విడిచిపెట్టడం లేదు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు అన్నదాతల కళ్లలో నీళ్లు తెప్పిస్తున్నాయి. పినపాక మండల పరిధిలోని వెంకట్రావుపేట, చింతలబయ్యారం, సింగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కురిసిన వర్షాల ప్రభావంతో మిరప పంట తీవ్రంగా దెబ్బతింది. పంటలు ఏపుగా ఎదిగే దశలో ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేలల్లో వర్షపు నీరు నిలిచి మిరప కుళ్లిపోతోందని, ఈ స్థితిలో మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే వైరస్ వ్యాధులు మరింతగా వ్యాపించే అవకాశం ఉందని రైతులు భయపడుతున్నారు. గతేడాది గిట్టుబాటు ధర లేకపోవడం, తెగుళ్లతో ఇబ్బందులు ఎదుర్కోవడం వలన అప్పుల్లో కూరుకుపోయామని రైతులు చెబుతున్నారు. ఈసారి మంచి పంట వస్తే అప్పులు తీర్చుకుందామని ఆశపడ్డా, వరుణుడి ఆగ్రహంతో మళ్లీ ఆ ఆశలు నీరసించాయని వారు వాపోతున్నారు.భారీ వర్షాల కారణంగా మిరప పంటలు నీటమునిగి కుళ్లిపోతున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ తక్షణమే పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం సమీపంలో ఉన్న పట్టణ గురుకుల పాఠశాలను (బాలురు) సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి పిల్లలకు ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

# సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)


గిరిజనులనుద్దేశించి పీవో మాట్లాడారు. గిరిజనులు అందించే సమస్యలపై వినతిపత్రాలను వరుస క్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. గిరిజనులు అందజేసిన వాటిలో వ్యవసాయం, కరెంటు, బోరు, మోటారు కోసం విద్యుత్తు సౌకర్యం, దీర్ఘకాలిక వ్యాధుకకు వైద్యం కోసం ఆరిధక సాయం, బోరు బావులు, జల విద్యుత్తు సౌకర్యం తదితర అంశాలపై ఉన్నాయని వాటిని సంబంధిత అధకారులు సకాలంలో పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , ఆర్సీవో అరుణకుమారి, ఏడీఎంఅండ్ హెచ్వొసైదులు, ఎస్వో భాస్కర్ పాల్గొన్నారు.

# ఎనిమిది మంది మావోయిస్టులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

,కమలాపూర్ ఆర్ పీ సి సి యెన్ ఏం సభ్యుడు రివార్డ్ 50,000 రూపాయలు. మడ్కం అండ, కమలాపూర్ ఆర్ పీ సి సి యెన్ ఏం సభ్యుడు రివార్డ్ 50,000 రూపాయలు,సోడి హిడ్మా కమలాపూర్ ఆర్ పీ సి మిలీషియా సభ్యుడు, ముచకి బుద్రా అలియాస్ భద్ర ,కమలాపూర్ ఆర్ పీ సి భూమ్ కల్ మిలీషియా సభ్యుడు, మద్వి రాజు ,కమలాపూర్ ఆర్ పీ సి మిలీషియా సభ్యుడు, మాద్వి హిడ్మా ,కమలాపూర్ ఆర్ పీ సి మిలీషియా సభ్యుడు, దేవా మాద్వి, తండ్రి హద్మా మాద్వి, కమలాపూర్ ఆర్ పీ సి ఎకనామిక్ బ్రాంచ్ సభ్యుడు. అరెస్టు చేసిన మావోయిస్టుల నుండి టిఫిన్ బాంబులు, డిటోనేటర్లు, సేఫ్టీ ఫ్యూజ్ లు, కార్డెక్స్ వైర్, బ్యాటరీలు, విద్యుత్ వైర్లు, భూమి తవ్వే పనిముట్లు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కూడిన కరపత్రాలు బ్యానర్ లను స్వాధీనం చేసుకున్నారు. బాసగుడ పోలీస్ స్టేషన్ లో అరెస్టు చేసిన మావోయిస్టులపై చట్టపరమైన చర్యల తర్వాత, వారిని జ్యుడీషియల్ రిమాండ్ పై గౌరవ కోర్టు ముందు హాజరుపరిచారు.


# విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి కమిటీ నియమించాలి




**పాల్వంచ (రూరల్) అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):** విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు,విశ్రాంతి ఉద్యోగులకు వేతన సవరణ కమిటీ (పిఆర్సి )ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్‌కు లేఖ పంపించారు. సోమవారం కేటీపీఎస్ ఏ కాలనీలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ఈ లేఖ ప్రతిని విడుదల చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దీర్ఘకాలంగా పిఆర్సి కోసం ఎదురుచూస్తున్నారని, ఉద్యోగుల సంక్షేమ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్. శ్రీనివాసాచారి, షేక్ సయ్యద్, తోలెం కోటేశ్వరరావు, వెంపటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.


# అప్పుల వేదనతో నాగరాజు ఆత్మహత్య..

- వేధింపుల వెనుక మర్మం?
- మృతి చుట్టూ అనుమానాల ముసుగు...
- సెల్ఫీ వీడియో ప్రచారంతో కొత్త అనుమానాలు..?
- డబ్బులు చేతులు మారినట్లు సమాచారం..?
- మృతుడి అన్నయ్య ఫిర్యాదుతో కేసు నమోదు..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** అప్పుల భారాన్ని తట్టుకోలేక ఒక వ్యక్తి ప్రాణాలు తీసుకున్న ఘటన కొత్తగూడెం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాత కొత్తగూడెంకు చెందిన మెరుగు నాగరాజు (45) గత నెల 27న తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో వైద్యులు వరంగల్ ఎంజీఎంకు రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ నాగరాజు సోమవారం మృతి చెందాడు. దీనిపై మృతుడి సోదరుడు భాస్కర్ ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ ఘటనలో మరిన్ని సంచలన అంశాలు వెలుగుచూస్తున్నాయి. దీనికి సంబంధించి ఒక సెల్ఫీ వీడియో ఉన్నట్టు బయట జోరుగా ప్రచారం నడుస్తోంది. నాగరాజు ఆత్మహత్యకు ముందు ఆ వీడియోలో తన మరణానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. కానీ పోలీసుల రికార్డులో మాత్రం ఇద్దరిపైనే కేసు నమోదు కాగా, మిగతా వాళ్ళని "సాంకేతిక కారణాలతో" వదిలేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ వీడియోలో ఉన్న వారిలో ప్రధానంగా ఒకరు సింగరేణి ఉద్యోగి, మరోకరు మహిళలతో పాటు మరికొందరు ఉన్నరు అనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే కేసు నమోదు సమయంలో మిగిలిన వాళ్ళ పేర్లు మాయమవ్వడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ విషయంలో కొందరు ప్రముఖ నాయకులు తలదూర్చి ఆ పేర్లు బయటకు రానీయకుండా 'సెట్టిల్మెంట్' చేసినట్టు సమాచారం. ముఖ్యంగా, నాగరాజు ఆత్మహత్యకు ముందు రికార్డ్ చేసిన ఆ సెల్ఫీ వీడియోను ఉద్దేశపూర్వకంగా బయటికి రానివ్వకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. ఆ మరణ వాంగ్మూల తాలూకు వీడియోలు బయటికి రానీయకుండా జాగ్రత్తపడి, ఆ అంశాన్ని సైడ్ ట్రాక్ చేస్తూ..కేవలం ఇద్దరిపైనే అనుమానం చూపే విధంగా కేసును మలిచినట్టు స్థానిక వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో భారీ మొత్తంలో డబ్బులు కూడా చేతులు మారినట్టు చెబుతున్నారు. ఇక పోలీసుల విషయానికొస్తే వారి చేతికి ఆ సెల్ఫీ వీడియో ఇప్పటివరకు అందలేదని, తాము బాధితుడి అన్నయ్య ఫిర్యాదు మేరకే ఇద్దరిపై కేసు నమోదు చేశామని వన్ టౌన్ అధికారి తెలిపారు. అయితే ఆ వీడియో నిజంగానే ఉందా? ఉంటే దాన్ని ఎవరో ఉద్దేశపూర్వకంగా దాచేశారా? అనే ప్రశ్నలు ఇంకా సమాధానం లేకుండానే ఉన్నాయి. స్థానిక ప్రజలు, సామాజిక సంస్థలు ఈ ఘటనపై సీరియస్ గా స్పందిస్తూ పూర్తి విచారణ జరిపి, ఆ వీడియోలో ఉన్న నిజాలు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఐఈడి బాంబు పేలి జవాన్ కి గాయాలు



**చర్ల, అక్టోబర్ 13: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ లోని భోపాల్పట్నం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో సోమవారం స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం ఏరియా డామినేషన్ ఆపరేషన్లు నిర్వహిస్తుండగా, నక్సలైట్లు అమర్చిన ప్రెజర్ ఐ ఈ డి పేలింది. ఈ పేలుడులో ఒక ఎస్ టి ఎఫ్ సైనికుడు గాయపడ్డాడు.నివేదికల ప్రకారం గాయపడిన సైనికుడిని వెంటనే సమీపంలోని శిబిరానికి ప్రథమ చికిత్స కోసం తరలించారు. ప్రాథమిక చికిత్స పొందిన తర్వాత తదుపరి చికిత్స కోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌లోని ఉన్నత కేంద్రానికి తరలించారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ రవీంద్ర మీనా ఈ సంఘటనను ధృవీకరించారు సైనికుడి పరిస్థితి స్థిరంగా ఉందని అతను ప్రమాదం నుండి బయటపడ్డాడని చెప్పారు.ఈ సంఘటన తర్వాత భద్రతా దళాలు ఆ ప్రాంతంలో శోధన కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. నక్సలైట్ కార్యకలాపాలను గుర్తించడానికి పోలీసులు ఇతర భద్రతా సంస్థలు పరిసర ప్రాంతాలలో తీవ్ర శోధనలు నిర్వహిస్తున్నాయి.

# మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి:** కంటి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చిన 19వ వార్డు మాజీ కౌన్సిలర్. పత్తి స్వప్న రంజిత్ ను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు జాఫర్, పెద్దినేని హరినాథ్ బాబు, యాకుబ్, ఇమామ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ మార్గదర్శక అవార్డు అందుకున్న విద్యావేత్త ఎం.కృష్ణ సొందు సాహెబ్.





**పాల్వంచ (రూరల్ ) అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ఎం.కృష్ణ సొందు సాహెబ్ రాష్ట్రస్థాయి ఉత్తమ మార్గదర్శకులు అవార్డును అందుకున్నారు. ప్రైవేట్ పాఠశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ పంజాగుట్టలోని బిపిఆర్ విటల్ ఆడిటోరియంలో ఈ అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవార్డ్ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని అన్నారు. పిల్లల చదువుతో పాటు సామాజిక విలువలను కూడా నేర్పాలని సూచించారు. ట్రస్మా గౌరవాధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రంలోని 32 జిల్లాల నుండి సీనియర్ కరస్పాండెంట్లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాల్వంచకు చెందిన కృష్ణ సొందు సాహెబ్ సన్మానం జరగటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి జయసింహ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు,రాష్ట్ర సలహాదారులు తుమ్మలపల్లి ప్రసాద్,పాల్వంచ డివిజన్ ఆల్కొసర్ స్కూల్ కరస్పాండెంట్ ముర్తుజా, మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ జి.రాజు,సుమా విద్యానికేతన్ కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ కోసం సమిష్టి కృషి



**ఇల్లందు, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ రిజర్వేషన్ కోసం బీసీ కులాలు సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని బీసీ నేతలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఐత ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీల ఐక్యవేదిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని, మరో 10 శాతం ముస్లిమ్ లు ఉన్నారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం వద్దకు పంపినా కాని ఆమోదం తెలప లేదన్నారు. బీసీలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అగ్రభాగాన నిలవాలని, అందుకు రిజర్వేషన్ కోసం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కోసం ఈనెల 18న జరుప తలపెట్టిన బంద్ కు బీసీ కులాలకు చెందిన ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ నేతలు దిండిగల రాజేందర్, మడత వెంకట్ గౌడ్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, గందే సదానందం, చిల్లా శ్రీనివాస్, ఎస్ రంగనాథ్, జబ్బార్, నభీ, భాస శ్రీనివాస్, బంధం నాగయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఎస్ఏ నభి, గోచికొండ సత్యనారాయణ, పింగళి నరేష్, కొత్త వెంకటేశ్వర్లు, ఊసకోయల రాజేశ్వరరావు, గంగుల రఘుబాబు, పెగుడ రఘురాములు, కట్ల శ్రీనివాస్, దండ రామచందర్, రమేష్ గౌడ్, సర్వేశ్వరరావు, వెంకటస్వామి, మేకల మల్లేష్, రాజేష్, కడకంచి వీరస్వామి, పలు బీసీ కులానికి చెందిన రాజకీయ, వృత్తి, సామాజిక, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్య తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం



**ఇల్లందు, అక్టోబర్ 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ కొమురమ్మ పర్యవేక్షణలో మండలంలోని మామిడి గుండాల గ్రామపంచాయతీ రాజ్య తండా అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పాలను ఆహారంలో భాగం చేయాలని సూచించారు. అదే విధంగా తగినంత విశ్రాంతి, సరిపడ నిద్ర ఉండేలా చూసుకోవాలన్నారు. రక్త హీనత లేకుండా తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య వింతమైన పిల్లలు జన్మిస్తారని, పిల్లలకు కూడా అందించే పోషణలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, చంద్రకళ, సుభద్ర, ఉమా, మంగ, రేణుక, బాలింతలు గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎల్చిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నేత గంగిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశం

- **గ్రామస్థులకు ఇళ్ల హామీ**
- **పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలంటూ పిలుపు**



**పినపాక,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ):** ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి స్థానిక ప్రజలతో సమావేశమై పలు అంశాలపై మాట్లాడారు. గ్రామాన్ని తలపెట్టిన ఈ పర్యటనలో ఆయన, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద ప్రతి అర్హుడికి ఇల్లు ఇవ్వడం నా లక్ష్యం. ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో ఒక్క ఇంటినీ మినహాయించకుండా అందరికీ ఇళ్లు అందేలా చూస్తాను," అని హామీ ఇచ్చారు.ఇంతే గాక, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ప్రజల అభివృద్ధి కోసం మాత్రమే తాము పనిచేస్తామని స్పష్టం చేశారు.గతంలో పాలనలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చింది కానీ ఒక్కటీ నెరవేర్చలేదు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేశారు," అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మౌలిక సదుపాయాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, రైతులకు మద్దతు ధర కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని చెప్పారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో గంగిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటనకు హాజరై తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఆయన గ్రామంలో తిరుగుతూ ప్రజలతో కలిసి మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల వీరస్వామి, తాళ్లూరి చిన్న సైదులు, సత్తనపల్లి పొట్టయ్య,సత్రపల్లి సమ్మయ్య,కనుక సురేందర్,గుగ్గిల రమేష్,కాళ్ల సమ్మయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## పినపాక, కరకగూడెం మండల కేంద్రాల్లో క్రాకర్స్ షాపులకు అనుమతి తప్పనిసరి

- **స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. వినోద్ కుమార్**



**పినపాక,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి ):** పినపాక, కరకగూడెం మండల కేంద్రాల్లో దీపావళి పర్వదినం దృష్ట్యా ఏర్పాటు చేయనున్న క్రాకర్స్ షాపులపై ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం క్రాకర్స్ షాపుల ఏర్పాటు ఖచ్చితమైన నిబంధనల మేరకు జరగాల్సిందిగా స్పష్టం చేశారు.

**క్రాకర్స్ షాపులు నిర్వహించాలంటే కింది విధమైన నిబంధనలు తప్పని సరిగా పాటించాలన్నారు:**

1. షాపులు ఓపెన్ ఏరియాలో, అనుమతి పొందిన ప్రదేశంలోనే ఉండాలి.
2. షాప్ నిర్మాణం క్లాత్, వుడ్, టార్పాలిన్ లాంటి కాలే వస్తువులతో చేయరాదు.
3. ఎలక్ట్రికల్ వైరింగ్ నాణ్యమైనది అయి ఉండాలి. క్వాలిఫైడ్ ఎలక్ట్రీషియన్ ద్వారా మాత్రమే వైరింగ్ చేయించాలి.
4. షాపులో 2 నంబర్ డీసిపి ఫైర్ ఎక్స్టింగ్విషర్స్ ఉండాలి. అందులో ఒకటి 5 కిలోల సామర్థ్యం కలిగి ఉండాలి.
5. రెండు వాటర్ బ్యారెల్స్ ఉండాలి. అందులో కనీసం ఒకటి 200 లీటర్లు ఉండాలి.
6. స్మోకింగ్ నిషేధం అని స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలి. పొగతాగడాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలి.
7. స్పార్క్ వచ్చే ఎక్విప్మెంట్ వాడకూడదు.
8. 18 ఏళ్లకు తక్కువ వయస్సు గల పిల్లలను పనిలో నియమించరాదు.
9. షాప్ లోపల మరియు చుట్టూ ప్రాంతాల్లో శుభ్రత పాటించాలి.
10. ప్రతి షాప్ మధ్య కనీసం 3 మీటర్ల గ్యాప్ ఉండేలా ఏర్పాట్లు చేయాలి.పి. వినోద్ కుమార్ తెలిపారు. ఈనిబంధనలు పాటించకపోతే, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

## దేశి శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల అందజేత






**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి:** చుంచుపల్లి రైతు వేదిక లో సోమవారం దేశీ కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు డిప్లోమా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటి నుండి డీలర్లు పారా ఎక్స్టెన్షన్ ప్రొఫెషనల్స్ గా పిలవబడతారు అని అన్నారు. రైతులకు సకాలంలో సాంకేతిక సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గుణాత్మకంగా అవగాహన చేసుకొని, పంటల మార్పిడి, ఆయిల్ పామ్,మునగ సాగు, వ్యవసాయ భూములలో సేంద్రీయ కర్బనము పెంపొందించడం ద్వారా రైతులకు లాభదాయకంగా మార్పులు చేయాలని కోరారు, అనంతరం బి. సరిత్, ఆత్మ డిపిడి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు , క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, కొత్తగూడెం ఏ డి ఏ మాట్లాడుతూ, యూరియా ఎరువుకు బదులుగా కొంత శాతం నానోయూరియాను వాడకాన్ని తెలియజేశారు, జిల్లా ఎరువుల డీలర్ల ప్రెసిడెంట్ సోమసుందరం ఇన్పుట్ డీలర్లు తమ వ్యాపారంతోపాటు వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడుల వైపు ప్రోత్సహించాల్సిన తెలిపారు అవసరం ఎంతైనా ఉందన్నారు, ఫెసిలిటేటర్ జె. డేవిడ్ జయపాల్ రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం అనుబంధ శాఖలైన ఉద్యాన, పాడి, పరిశ్రమలు, చెరువుల పెంపకం పై అవగాహన కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రిగోల్డ్ సర్టిఫికెట్ పొందిన భీమ్ రెడ్డి సత్యదారాయణ రెడ్డి, రాజారెడ్డి, సిల్వర్ సర్టిఫికెట్ పొందిన వారిలో తన్నీరు రాంబాబు, గోపల్లి; బ్రాంగ్ సర్టిఫికెట్ పొందిన వారిలో పొన్నోజు ప్రేమాచారి, లేడులపల్లి. సర్టిఫికెట్ పొందిన వారిని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబు మెడల్స్ శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పారువుల డీలర్ల సంఘం కోశాధికారి, ప్రసాద్ గారు, ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు, రంజిత్ , టీ.ఎన్. 2675 డీలర్లు పాల్గొన్నారు.


## మురుగునీరు వెళ్లేది ఎలా?

- **మురుగు కాలువలు శుభ్రం చేయండి**

**టేకులపల్లి,అక్టోబర్13,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని ట్యాంక్ బజార్ లోని ఇరువైపులా ఉన్నటువంటి సైడ్ కాలవలో మురుగునీరు వెళ్లకుండా అశుభ్రంగా కాలువలు ఉండడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అసలు కారణం సైడ్ కాలువలో బురద తీయకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజల ఆరోపిస్తున్నారు. వర్షాలు అధిక కురవడం వలన వరద నీరు ఇళ్లల్లోకి, బజారులలో ప్రవహించడం వలన దోమల అధికంగా పెరిగి సీజన్ వ్యాధుల బారిన పడుకున్నాం అని ప్రజలు ఆరోపించారు.ఉన్నతాధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సైడ్ కాలవల్లోని బురదను తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ట్యాంక్ బజార్ గ్రామస్తులు కోరుకుంటున్నారు.

**గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా**






గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్యకార్మికులు ఎక్కువ శాతం విధులకు హాజరవు ఆకపోవడం వల్ల పంచాయతీలోని కొన్ని పనులు అంతరాయం కలుగుతుందని ఆమె తెలిపారు.సిబ్బంది అందరూ విధుల్లోకి వచ్చిన తర్వాత ఆ సైడ్ కాలవల్లోని బురదని తీపించే విధంగా చర్యలు చేపడతామని కార్యదర్శి తెలిపారు.

## ప్రజాగ్రహం, బీఆర్ఎస్ మహాధర్నాకు సిద్ధమవడంతో దిగి వచ్చిన టీజీఎండీసీ అధికారులు

- లారీలను వెంకటాపురం మార్గంలో తరలింపు
- వారం రోజుల పాటు ఆన్లైన్ ఇసుక బుకింగ్ నిలిపివేత
- మహాధర్నా వాయిదా వేసిన బీఆర్ఎస్

**భద్రాచలం, అక్టోబరు 13,(ప్రజాజ్యోతి):** టీజీఎండీసీ మూడు రోజుల పాటు ప్రజా జీవనంకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసి భద్రాచలం–చర్ల మార్గంను పూర్తిగా లారీలతో దిగ్బంధనం చేసిన అధికారులు ప్రజాగ్రహంతో పాటు సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఐదు మండలాల ప్రజలతో భారీ ధర్నా నిర్వహించేందుకు సిద్ధమవడంతో ఇసుక లారీల రవాణ విషయంలో తమ నిర్ణయాన్ని మార్చుకుంది. సోమవారం నుంచి లారీలన్ని ఇసుక రీచ్ నుంచి వెంకటాపురం మార్గంలో వెళ్లేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇసుక లారీల ట్రాఫిక్కు తగ్గించేందుకువారం రోజుల పాటు ఆన్లైన్లో ఇసుక టోకెన్ల జారీ విధానంను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు సమాచారం. లారీల రద్దీ తగ్గిన అనంతరం పరిస్థితిని సమీక్షించి ఆన్లైన్ టోకెన్లు జారీ చేస్తామని అధికారులు ప్రకటించారు.

## చర్లలో క్షుద్ర పూజల కలకలం





**చర్ల, అక్టోబర్ 13:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బస్టాండ్ ఏరియాకి సమీపంలో ఉన్న ఒక ఇంటి వద్ద సోమవారం క్షుద్ర పూజలు కలకలం రేగింది. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూడగానే తన ఇంటి ప్రధాన గుమ్మం వద్ద, కారు పైన నిమ్మకాయలు ,మిరపకాయలు, కుంకుమ, పసుపుతో ,బొగ్గుతో , క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాలు కనిపించాయి దీనితో ఆ ఇంటిలోని వారు భయబ్రాంతులకు గురి అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరో కావాలనే మమ్మల్ని భయబ్రాంతులకు గురి చేయడానికి మానసికంగా ఆర్థికంగా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయటానికి ఇటువంటి పూజలు చేసారని వర్షం పడుతూ ఉండటంతో తొందరగానే అందరము తలుపులు వేసుకున్నామని ఆ సందర్భంలో ఎవరో కావాలని క్షుద్ర పూజలు చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు.సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో కూడా ఇటువంటివి చూసినప్పుడు ఒక ఇంత భయబ్రాంతులకు గురి కాక తప్పటం లేదని అన్నారు .ఈ ఘటనపై చర్ల మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వటం జరిగినదని పోలీస్ శాఖ వారు ఎవరైతే మా ఇంటి వద్ద క్షుద్ర పూజలు చేశారో వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఇటువంటివి మరలా చార్ల మండలంలో పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

## రోడ్లు ధ్వంసం చేస్తున్న ఇసుక లారీలు

- ఉద్ధృతంగా మారిన ఇసుక మాఫియా



**భద్రాచలం,13అక్టోబర్,ప్రజాజ్యోతి:** స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ హాజరై మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఇసుక లారీలు రహదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని, ఇసుక మాఫియా ఆగ హద్దులు దాటి ప్రవర్తిస్తోందని పేర్కొన్నారు. లారీల అధిక రాకపోకల కారణంగా పాత బ్రిడ్జి కూడా ప్రమాద స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకపోవడం వల్ల రోజూ రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. భారీ లారీలు నిరంతరం తిరగడం వల్ల రహదారులు గుంతలతో నిండిపోతున్నాయని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆందోళన చెందారు.ప్రజలను ఇసుక లారీల ఉచ్చులోనుండి రక్షించటానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ముందుకు రావాలని ఆయన కోరారు. భద్రాచలం నియోజకవర్గ రోడ్లు దెబ్బతినడానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుసునువాని మేరీ, అరుణ, రుతమ్మ, మురికి శీను, సుభద్ర, సత్యవతి పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి





**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 13, ప్రజా జ్యోతి:** విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మధ్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను కలెక్టర్ పరిశీలించారు.మధ్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం లో, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్డు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పనిసరిగా భోజనంలో చేర్చాలని ఆదేశించారు.కలెక్టర్ గుడ్డు వండుతున్నారా? అని అక్కడ సిబ్బందిని ప్రశ్నించగా అందుకు సిబ్బంది టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు , దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ ఎస్, కేజీబీవీఎస్ పాఠశాలల్లో కూడా ఇలాంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థుల ఆహార సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు.పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్నిసిబ్బంది వెల్లడించారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు, అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్ ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంకెంతకాలం డోలిమోతలు

- అనారోగ్యం వస్తే ప్రాణాలు పోయేలా ఉన్నాయి
- సుందరయ్య నగర్ గిరిజనుల ఆవేదన
- మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముట్టడించిన గ్రామస్తులు
- రెండు రోజుల్లో తాత్కాలిక రహదారి మరమ్మత్తులు చేస్తామన్న ఎంపీడీవో



**పినపాక,అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు పూర్తయినా నేటికీ ఆదివాసి గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు దుబ్బ గోవర్ధన్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు సిపిఎం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. సుందరయ్య నగర్ గ్రామస్తులు తమ రహదారిపై హామీ ఇచ్చేవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ సుందరయ్య నగర్ గ్రామంలో రహదారి నిర్మిస్తామని హామీలు ఇవ్వడమే తప్ప ప్రభుత్వం గాని, ప్రజాప్రతినిధులుగాని, అధికారులుగాని ఆ హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. గిరిజనుల పట్ల ఇంత నిర్లక్ష్యం సరికాదన్నారు.తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించుకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మడివి రమేష్ మాట్లాడుతూ అనారోగ్యం పాలైతే సుందరయ్య నగర్ గ్రామంలో ఇంకా డోలీలు కట్టాల్సి వస్తుందని ఇంకెంత కాలం ఈ డోలిమోతలు మాకు అని ప్రశ్నించారు. కనీసం పిల్లలు పాఠశాలకు వెళ్లడానికి బడి సౌకర్యం కూడా లేదన్నారు. గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నన్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం వెనకబడిందని తెలిపారు. గతంలో అనేకసార్లు అధికారులు వచ్చి రోడ్డు పోస్తాను అని హామీ ఇచ్చారు తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కొద్దిరోజుల క్రితం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఈ ప్రాంతంలో పర్యటించి స్థానిక అధికారులతో మాట్లాడిన వెంటనే చేస్తానని హామీ ఇచ్చి ఆ హామీని సైతం మరిచారన్నారు. రహదారి సౌకర్యం కల్పించే వరకు కార్యాలయం ముందు కూర్చుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ మండల అధ్యక్షులు దుబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ సుందరయ్య నగర్ తో పాటు పినపాక మండలంలో వివిధ గిరిజన గ్రామాలకు రహదారి లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం గ్రామాలకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. గర్భిణులకు పురిటి నొప్పులు వస్తే సుమారు 6 కిలోమీటర్లు కాలి నడకన కానీ డోలి గాని కట్టి మూసుకొని తీసుకెళ్లాల్సి వస్తోందని తెలిపారు. అక్కడి నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న జానంపేట పీహెచ్ సీకి చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. దీనివల్ల గిరిజనులకు ప్రాణాల మీదకు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆదివాసీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో సుందరయ్య నగర్ గ్రామస్తులు సుమారు 100 మంది, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

### రెండు రోజుల్లో రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేస్తాం

**– ఎంపీడీవో సునీల్ కుమార్**

సుందరయ్య నగర్ రహదారికి రెండు రోజుల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేస్తాం. ప్రస్తుతం గ్రామస్తులు నడిచే విధంగా , విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా రహదారిని బాగు చేస్తాం. ఎన్నికల విధుల్లో ఉండటం వల్ల ఒక నెలపాటు ఆలస్యమైందన్నారు. రహదారి నడవడానికి సైతం సరిగా లేకపోవడం వాస్తవమే అన్నారు. తాసిల్దార్, సీఐ, అటవీశాఖ అధికారులతో సైతం సంప్రదిస్తామని తెలిపారు. కావున దీక్షను విరమించాలని కోరుతున్నాం.

## గుంతలు తీశారు.. పూడ్చడం మరిచారు



**టేకులపల్లి,అక్టోబర్13,ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని రోల్లపాడు అడవి ప్రాంతంలో రోడ్ల మరమ్మత్తు కోసం గుంతలు తీసి రోజులు గడుస్తున్నా.. గుంతలను మాత్రం పూడ్చేయడం లేదు అని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ గుంతలు నేషనల్ హైవే 930 పి రోడు పై రోళ్లపాడు ప్రమాదం మూలమలుపుల వద్ద ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు ఆరోపించారు.రాత్రి వేళల్లో ప్రయాణం చేయడం వలన గుంతలు ఉన్నది ఏర్పడక ప్రమాదాల బారిన పడుతున్నాం, మా కుటుంబాల పెద్దలు, తల్లిదండ్రులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రయాణికులు అన్నారు. 930 కి రోడ్డుపై ఏర్పడిన గుంతలను తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టిన వర్షాల వల్ల,అధిక లోడ్ తో వెళ్తున్నటువంటి ఇసుక లారీల వల్ల,అధికంగా ట్రాఫిక్ పెరగడం వల్ల ప్రధాన ఇల్లందు కొత్తగూడెం రోడ్డు అధ్వానంగా తయారి ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుకుంటుంది అని వారు ఆరోపించారు.టేకులపల్లి క్రాస్ రోడు సెంటర్ లో పెద్ద సమస్యగా మారిన అన్ లెవెల్ రోడ్డు ప్రమాదాలకు పెద్దపీటగా మారుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కలిపితే ఏదో నామమాత్రంగా చర్యలు అసంపూర్తిగా పనులు చేసి వదిలేస్తున్నారు. దానివల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉంటే అది అర్థం కాక కొత్తగా ఈ రహదారిలో వచ్చే కార్లు మాత్రం ఒకసారిగా సినిమా సీన్లు గాలిలో కి ఎగురుతున్నాయి అని ప్రయాణికులు ఆరోపిస్తున్నా రు. ప్రయాణికులకు ప్రాణహాని జరిగినప్పుడు కాకుండా ప్రాణహాని జరగకుండానే ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించడం వల్ల అధికారులను గాని, ప్రజా ప్రతినిధులు గాని ప్రజలు దృష్టిలో పెట్టుకుంటారని వారు తెలిపారు.

- **త్వరలోనే మరమ్మత్తు పనులు పూర్తి చేస్తాం : నేషనల్ హైవే ఏఈ**

ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డుపై లోడు పరిమితి మించి వాహనాలు తిరగడం, రోడ్డు పాడవుతున్నాయి. వర్షం కారణంగా చేయాల్సిన మరమ్మత్తులు ఆలస్యం కావడం జరుగుతుంది. 930పి నేషనల్ హైవే రోడ్డు ఫారెస్ట్ పర్మిషన్లు రాక ఇబ్బంది పడుతున్నాం. హైవే రోడ్డు మంజూరయ్యాక వాటికి మరమ్మతులే తప్ప వేరే ఇంకేమీ చేయలేం.

## పూరి గుడిసె అగ్నికి ఆహుతి

- **50వేలు నగదు, డిగ్రీ సర్టిఫికెట్స్ అగ్నికి ఆహుతి**





**టేకులపల్లి,అక్టోబర్13,ప్రజా జ్యోతి:** పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయిన ఘటన సోమవారం టేకులపల్లి మండలం మేళ్ల మడుగులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేళ్ల మడుగు గ్రామానికి చెందిన వట్టం నాగేశ్వరావు,జానికి దంపతులు సోమవారం ఇంటికి తాళం వేసి పెట్రాంచెలక ఊరిలో ఓ కార్యక్రమానికి వెళ్లారు.ఆ ఇంటిలో విద్యుత్ సరఫరా అయే వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఆ ఇంటికి నిప్పంటుకొని ఇల్లు అగ్నికి ఆవుతయింది అని వారు తెలిపారు.ఈ ఘటనలో వారి ఇద్దరి కూతుర్ల డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్, రు. 50 వేలు నగదు,నిత్యవసర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి అని వారు తెలిపారు. బాధితులు కట్టు బట్టలతో రోడ్డుపై మిగిలారు అని వారు కన్నీరు మున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా, అండగా ఉండాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు,సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సై ఆలకుంట రాజేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, ఆర్ ఐ సౌజన్య, మండల నాయకులు ఇది గణేష్,ఇస్లావత్ రెడ్డి నాయక్, బోడ మంగిలాల్ నాయక్, బోడ సరిత, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కార్మికుల ఆకలి బాధ ముగ్గురు మంత్రులకు కనిపించడం లేదా

- **హాస్టల్స్ మూసివేసే పరిస్థితి వచ్చినా ప్రభుత్వం స్పందించదా**
- **లక్షల్లో జీతాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులకు కార్మికుల బాధ కనిపించడం లేదా**
- **డైలీవేజ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు**
- **భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా హాజరైన నాలుగు జిల్లాలో డైలీవేజ్ వరర్లు**
- **భద్రాచలం ఐటీడీఏ ఎదుట ప్రారంభమైన గిరిజన కార్మికుల 72 గంటల మహా ధర్నా**
- **ఐటీడీఏ ప్రధాన ద్వారం మూసివేసిన అధికారులు, భారీ పోలీసు బందోబస్తు**







**భద్రాచలం, అక్టోబరు 13,ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా గిరిజన విద్యార్థులకు వండిపెట్టే హాస్టల్ కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదని, గిరిజన కార్మికుల నోటికాడి బువ్వను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని, ఓట్లేసి గెలిపించిన పాపానిక జీతాలు తగ్గిస్తారా అని డైలీవేజ్, అవుట్సోర్సింగ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు ప్రశ్నించారు. భద్రాచలంలో సోమవారం ఐటీడీఏ ఎదుట గిరిజన హాస్టల్ వర్కర్ల అవుట్సోర్సింగ్ కార్మికుల 72 గంటల మహాధర్నాను ఆయన ప్రారంభించారు. ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వందల సంఖ్యలో కార్మికులు తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని ఐటీడీఏ ఎదుట బైఠాయించారు. స్థానిక గిరిజ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రితో మాట్లాడి గిరిజన కార్మికులకు పాత జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఐటీడీఏ ప్రధాన ద్వారంను మూసివేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐటీడీఏ కార్యాలయ సిబ్బందిని గిరిజన మ్యూజియం గేటు నుంచి లోపలికి పంపిస్తున్నారు. శిబిరం వద్దే భారీ వర్షంలోనే వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనాలు చేసారు కార్మికులు. ఈ సందర్భంగా డైలీవేజ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు మాట్లాడుతూ గిరిజన కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని చదువుకోవాల్సిన విద్యార్థులు పొయ్యి దగ్గర మగ్గిపోతుంటే విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు క్లీనింగ్ పనులు చేస్తున్నారని ఈ దుస్థితిక రాష్ట్ర ప్రభుత్వమే కారమణి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్కొక్క కార్మికుడు నెలకు 16 వేల నష్టపోయారని అవుట్సోర్సింగ్ కార్మికులకు జీవో నెం.60 ప్రకారం రూ.16,600 చెల్లించాలని అన్నారు. ఒక్కొక్క ఐటీడీఏ పరిధిలో ఒక్కొక్క విధానం అమలు చేయడం వలన కార్మికులు నష్టపోతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. లక్షల్లో జీతాలు తీసుకుటటున్న ప్రజా ప్రతినిధులకు కార్మికుల ఆకలి బాధలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సీటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని బ్రహ్మచారి మాట్లాడుతూ గిరిజనులు ఓట్లు వేసి గెలిపించిం జజీతాలు తగ్గించడానికా అని విమర్శించారు. ప్రభుత్వ విధానాతతో ఈ రోజున గిరిజన హాస్టల్స్ మూతపడే ప్రమాదంలో పడ్డాయని, ఇప్పటికైనా ప్రభుత్వం దిగిచచ్చి కార్మికులతో చర్చలు జరిపిన వారి సమస్యలను పరిష్కరించకపోతే రరిజన కార్మికుల అండగా గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే మరింతగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హీరాలాల్ తో పాటు డైలీవేజ్ వర్కర్ల జేఏసీ నాయకులతో పాటుకకార్మికులు పాల్గొన్నారు.

# ఇసుక లారీలతో రహదారుల ధ్వంసం

- **ప్రధాన రహదారిపై లారీల పార్కింగ్ ను అరికట్టాలి**
- **సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు**



**చర్ల, అక్టోబర్ 13: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి. నూప పోతయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది .ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం డివిజన్లో రేసింగ్ కాంట్రాక్టర్లు అతి ఆశతో మితిమీరి ఇసుకను తోడుతూ చట్ట విరుద్ధంగా సాధారణ లోడుకి మించి అదనంగా ఐదారు టన్నులు 10 టన్నుల దాకా ఓవర్ లోడ్ తో లారీలు ఇసుక రవాణా చేయడం వల్ల ప్రధాన రహదారులన్నీ ధ్వంసం అవుతాఉన్నాయన్నారు. రోడ్లు ధ్వంసం కాకుండా అధికలోడుని అరికట్టాలని ఇసుక లారీల ప్రమాదం నుండి ప్రజలను కాపాడాలని సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు ధ్వంసమైన రోడ్లను ఇసుక రేసింగ్ కాంట్రాక్టరలద్వార గోతులను పూడిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కోర్టు స్టే తో నిలిచిపోయినప్పటికీ సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పేరుతో డిసీల్టేషన్ పూడికతీత పేరుతో టీజీఎండిసి అధికారులు చర్ల మండలంలో ఇసుక తవ్వకాలకు వారి ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చారని చర్ల మండలంలో కుదునూరు నుండి సుబ్బంపేట వరకు 6. రాంపులు నడుపుతున్నారని . వీటిలో ప్రతి ర్యాంపు నుంచి పది లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తీసుకొనుటకు ఆంధ్ర తెలంగాణ కాంట్రాక్టర్లు వారి ఇష్టానుసారం మితిమీరి ఇసుకను తోడిస్తున్నారని తోడడమే కాక వందలాది లారీల్లో అధిక లోడు వేసుకొని గ్రామాల మధ్యలో రాత్రి పగలు రవాణా చేస్తుండటంతో చర్ల నుండి భద్రాచలం వరకు రోడ్డు ధ్వంసం అయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుమీద సాధారణ పౌరులు ద్విచక్ర వాహనదారులు తిరగలేక యాక్సిడెంట్లకు గురవుతున్నారు అని పొల్యూషన్ తో అనారోగ్యాలకు గురవుతున్నారు అని ధ్వంసమైన రోడ్లు వర్షానికి గుంటల్లో నిండిన నీరు అర్థం కాక ప్రమాదలకు గురిఅవుతున్నారు అని అన్నారు . గ్రామ ప్రజలు విద్యార్థులు తిరగాలంటే భయపడుతున్నారని బడి పిల్లలు స్కూల్ కి వెళ్ళటానికి ఇబ్బంది పడుతున్నారని రోడ్డు ప్రమాదాల వల్ల అనేక జీవులు మృత్యువాత పడుతున్నాయని అన్నారు .ఈ ఇసుక క్వారీల వల్ల రైతులు పండించిన పంటలు దుమ్ము దూళితో తీవ్రంగా నష్టపోతున్నాయి అన్నారు. గ్రామాల్లో రోడ్ల పక్కన ఉన్న నిత్యవసర దుకాణాల దారులు దుమ్ముతో నిండిపోయి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు . ప్రధాన రహదారి మీద ఇసుక లారీల పార్కింగ్ ను అరికట్టాలని ప్రతి ర్యాంపు సమీపంలో రేసింగ్ కాంట్రాక్టర్లు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని ఏజెన్సీ ఏరియాలో ఇలాంటి ఇసుక క్వారీలు నడపాలంటే ఎన్నో నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని చట్ట విరుద్ధంగా సహజ వనరులను దోచుకోవటం దుర్మార్గమైన విషయం అన్నారు. కొందరు ప్రజలు మాట్లాడితే రేజింగ్ కాంట్రాక్టర్లు దురుసుగా మాట్లాడటం దాడి చేయడం వంటి సంఘటనలు కూడా జరుగుతుండటం దుర్మార్గమైన విషయం అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అక్రమ ఇసుక రవాణాలను అరికట్టి రోడ్ల విధ్వంశాన్ని ఆపాలని రహదారి పునర్మాణానికి చర్యలు తీసుకోవాలని అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలని ఆ పనిని కూడా ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్ తో రోడ్లని పూర్తిచేసేలా చేయాలని కాంట్రాక్టర్లు అక్రమాదాయాల కోసం ఏజెన్సీ అభివృద్ధిని కుంటుపరచరాదని సిపిఐ డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ప్రజల కోపానికి ప్రజాప్రతినిధులు ప్రభుత్వము గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇసుక తవ్వకాలు రవాణాపై సంబంధిత అధికార యంత్రాంగం నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇసుక కాంట్రాక్టర్లు అక్రమ సంపాదన సంపాదించి ఇసుక ర్యాంపులపై ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతున్న అహంకారాన్ని ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తూ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్న ప్రజల నమ్మకాన్ని అధికారులు వమ్ము చేయకుండా పరిష్కరించాలని అన్నారు . చర్యలు లేనియెడల టీజీఎండిసి అధికారులు రేసింగ్ కాంట్రాక్టర్లు ప్రజా ఆగ్రహానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ. మండల సహాయ కార్యదర్శిలు కోటి ముత్యాల రావు చల్లా లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు నువ్వు తిరుపతిరావు పాలంచ రామారావు నాని పెళ్లి భద్రం. పోడియం ఆదిలక్ష్మి. పాలెం సత్యనారాయణ మల్లం నాగేశ్వరరావు కోడి రెక్కల రాజారావు ఆంద్రు వామనరావు ఉప్పులూరి నాగరాజు కట్టం నాగేశ్వరరావు కట్ట ముత్తయ్య చిట్టెమ్మ రాము శంకర్ రామారావు రాజు వెంకటేశ్వర్లు రవి నానాజీ శ్రీను గణేష్ తదితరులు పాల్గొన్నారు.